## 28, 29, 30న నిర్వహించు పల్స్ పోలియో ప్రోగ్రాంను విజయవంతం చేయాలి

**సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**



తొలి సమయం మహబూబాబాద్ జూన్ 18

ఈనెల 28 29 30 తేదీలలో నిర్వహించు పల్స్ పోలియో ప్రోగ్రామ్ను విజయవంతం చేయాలని సబ్ యూనిట్ అధికారి వడ్డే బోయిన శ్రీనివాస్ బలుపాల పి హెచ్ సి సిబ్బందిని కోరారు..వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా పల్స్ పోలియో మానిటరింగ్ బృందం కొరివి మరియు బలపాల పీహెచ్సీలను పర్యవేక్షించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మౌలిక వసతులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. వ్యాక్సిన్ క్యారియర్స్, ఐస్ బాక్సులు సరిపడా ఉండేలా చూసుకోవాలన్నారు, అలాగే వ్యాక్సిన్ నిలువ చేసి ఫ్రీజర్స్ పనిచేస్తున్నాయా అని తెలుసుకున్నారు అలాగే సిబ్బంది తక్కువ ఉన్నచో లయన్ డిపార్ట్మెంట్ తో సర్దుకోవాలన్నారు, పిఎస్సీ పరిధి లో ఉన్న 13 బూతులలో సిబ్బంది ఉండేలా పిల్లలందరికీ వ్యాక్సిన్ వేసేలా చూడాలని కోరినారు ఏమైనా తక్కువ ఉన్నచో జిల్లాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు..

## మోడల్ స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



తొలి సమయం పెబ్బేరు జూన్ 18

ఈరోజు తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో విద్యార్థులకుపాఠ్యపుస్తకాలను మోస పుస్తకాలను నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని వాటిని సద్విని చేసుకోవాలని కోరారు. జిల్లాస్థాయిలో అత్యున్నత ఫలితాలను సాధిస్తున్న పెబ్బేరు మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల అధ్యాపకులను వెన్నంటి నడిపిస్తున్న ప్రిన్సిపాల్ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రస్తావించిన మౌలిక వసతుల సదుపాయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ కు ధీటుగా జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్న మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం స్థానిక నాయకులు కృషి చేయాలని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ప్రమోదినీ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్యా దిలీప్ రెడ్డి ఏ ఏ పి సి చైర్మన్ అక్కల జ్యోతి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సహకారంతో శ్రీరంగాపూర్ మండల అభివృద్ధి



తొలి సమయం శ్రీరంగాపూర్ జూన్ 8

శ్రీరంగాపూర్ మండలానికి 1 కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డికి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు మరియు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీరంగాపూర్ మండలానికి ఈ కింద కనపర్చిన నిధులు మంజూరు చేయడం జరిగింది.1. శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి శ్రీరంగాపూర్ వివో 1 ఫెడరేషన్ బిల్డింగ్ 10 లక్షలు 2.శ్రీరంగాపూర్ ఫెడరేషన్ బిల్డింగ్ 10 లక్షలు3.తాటిపాముల వివో ఫెడరేషన్ బిల్డింగ్ 10 లక్షలు 4.శ్రీరంగాపూర్ వివో టు ఫుడ్ గ్రీన్ స్టోరేజ్ గోడౌన్ 30 లక్షలు 5.నగరాల ఫుడ్ గ్రీన్ స్టోరేజ్ గోడౌన్ 30 లక్షలు 6.శ్రీరంగాపూర్ మండల మహిళా సమైక్య ఎమ్మెస్ బిల్డింగ్ 20 లక్షలు.7.శ్రీరంగాపూర్ మండల మహిళా సమైక్య వర్క్ ఫర్ లవ్లీ వుడ్ 10 లక్షలు.ఈ మొత్తం నిధులను ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి 1 కోటి 20 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది . అదేవిధంగా శ్రీరంగాపూర్ మండలాన్ని ప్రత్యేక దృష్టి పెట్ట సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది రైతులకు మహిళలకు గ్రామాల రూప రేఖలను మార్చడమే ఎమ్మెల్యే మెగారెడ్డి కృషి అని శ్రీరంగాపూర్ మండల్ నాయకులు పేర్కొనడం జరిగింది.

## కెసిఆర్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారధి రెడ్డి గౌని ఐలయ్య డిమాండ్ కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు**

తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 18



గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నేతలు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వామ పక్షాల నేతలు సాదుల శ్రీనివాస్ బి అజయ్ సారధి రెడ్డి గౌని ఐలయ్యలు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆర్టీసీ కేసులు నల్ల చట్టాల కేసులలో వాపక్షాల నేతలు కోర్టుకు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉద్యమకారులు మరియు ముఖ్యంగా సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వామపక్ష పార్టీల నేతలపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బం ధానికి గురి చేశారన్నారు అయినా కూడా బెదరకుండా రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ పై తిరుగుబాటు చేశారని అన్నారు . కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్ ర్యా పల్లి నవీన్, గుణగంటి రాజన్న వీరయ్య ఆకుల రాజు చొప్పరి శేఖర్ మంద శంకర్ ఎర్రోజు పద్మ సమ్మెట రాజమౌళి బాబు ఎండి అలీమా తండా మాధవి తండ వినోద రావుల రాజు కాజా మియా షంషీర్ శ్రీలత రాములు ఐలయ్య రమేష్ బాబు వెంకన్న శ్రీనివాస్ లు కోర్టుకు హాజరైనారు.

# ఆదివాసి సమాజమా! అందుకోండి మేలుకొలుపు లేఖ

**విద్య ఉద్యోగాలు రాజకీయ పదవులు ఏజెన్సీ భూములు చివరకు సంస్కృతి విధ్వంసం వేగం పెరిగింది మేల్కొనండి అంతరించిపోతాం!**

**తస్మాత్ జాగ్రత్త!!**

**ఆదివాసీ 9 తెగల జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ ( డిఇ) తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్**



యావత్ ఆదివాసీ సమాజంలోని అన్ని తెగల ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తూ,గత 50 ఏళ్లుగా 1976 ఎమర్జెన్సీ కాలంలో శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఇచ్చిన ఒక జీవో ఆధారంగా, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 ప్రకారం గుర్తించని, సంచార జాతులకు చెందిన గోర్ బంజారాలు, చట్ట బద్దత లేకుండా రిజర్వేషన్ ప్రయోజనాలు విద్యా, ఉద్యోగాలు, రాజకీయ పదవులు, ఏజెన్సీ భూములు కొల్లగొడుతూ, చివరికి సాంస్కృతిక పరమైన దోపిడీకి కూడా భరి తెగించడంతో, జాతి హక్కుల పరిరక్షణ కోసం 1996 లో ఏర్పడిన ఆదివాసీ తెగల గుండె చప్పుడు తుడుందెబ్బ 1997 నిజాం కాలేజీ గ్రౌండ్ లో మొదలు పెట్టిన ఉద్యమం అనేక ఒడుదుడుకులు, నిర్బంధాలు ఎదుర్కొంటూ, జాతి గుండె చప్పుడు ఆగిపోకుండా కుట్రలు, కుతంత్రాలు తట్టుకుంటూ తుడుందెబ్బ ఆకుపచ్చ జెండాను కాపాడుకుంటూ , ఆదివాసీ పోరాట వీరుడు కుమ్రం భీమ్ పోరాట గడ్డ జోడే న్ ఘాట్ నుండి 2017 సం లో మ్యూజియం నుండి శంకీ బొమ్మను తొలగించడంతో మొదలైన చట్టబద్ధత లేని లంబాడీలను జాబితా నుండి తొలగించాలి అనే నినాదం, నిప్పురవ్వ లా వెలిగి, కార్చిచ్చులా ఆదిలాబాద్ అడవులు, వరంగల్ అభయారణ్యం, ఖమ్మం ఏజెన్సీ దాటి ఆంధ్రా ప్రాంతంలోని అన్ని ఆదివాసీ గుడేల్లో ఉద్యమాన్ని రగిలించి 9 డిసెంబర్ 2017 నాడు లక్షలాది ఆదివాసీలతో తుడుందెబ్బ ఆధ్వర్యంలో, ఆనాటి ఉద్యమ నేత సోయం బాపూరావు దాదా నాయకత్వంలో ఆదివాసీ ఆత్మగౌరవ సభ ఎంతటి విజయం సాధించిందో, అంతే తొందరగా జాతి కుద్దు పటేళ్ల కుట్రలతో యావత్ ఆదివాసీ సమాజం పోరాటం ఆవిరైపోయింది. మళ్ళీ దాన్ని 31 డిసెంబర్ 2017 నాడు హన్మకొండ లోని హోటల్ శ్రేయలో ఉన్నత, రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం ద్వారా సుప్రీం కోర్టులో న్యాయపోరాటం చేయాలని దాదాపు 65 మంది ఉద్యోగులు ఏక గ్రీవ తీర్మానం చేసేలా, దానికి కావలసిన ఆర్థిక నిధుల కోసం 2018 జనవరి లో హన్మకొండ లోని అంబేద్కర్ భవన్లో ఆధార్ సొసైటీ అకౌంట్ ద్వారా సేకరించాలని కృషి చేసిన నాయకులు ఎవరో యావత్ సమాజానికి తెలుసు. 2018 మే నెలలో సుప్రీం కోర్టులో కేసు ఫైల్ చేసిన తర్వాత, దాన్ని పరిగణనలోకి తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చి, విచారణ దశకు తీసుకు రావడంలో ఢిల్లీ సుప్రీం కోర్టుకు స్వంత ఖర్చులతో అనేక సార్లు తిరిగిన ఉద్యోగులు ఎవరో కూడా యావత్ సమాజానికి తెలుసు. ఒక పక్క న్యాయ పోరాటంతో పాటు, పట్టాలు తప్పిన ప్రజా పోరాటాన్ని , ఆనాటి ఉద్యమ నేత సోయం దాదా ఎంపీ గా ఎన్నికైనా తరువాత ఢిల్లీలో ఆదివాసీల అరణ్య ఘోషను వినిపించడానికి 9 డిసెంబర్ 2019 న ఛలో ఢిల్లీ రాంలీలా సభను విజయవంతం చేయడం కోసం మొదటి సారిగా జోడయాత్రను ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలోని ఆదివాసీ గూడెల్లో చేయడం ద్వారా ఆనాటి డిల్లీ రాంలీలా మైదానంలో దాదాపు లక్ష మంది ఆదివాసీలతో నిర్వహించిన ఆదివాసీ అస్తిత్వ గర్జన చరిత్రాత్మక రీతిలో విజయవంతం అయిన విషయం యావత్ ఆదివాసీ సమాజానికి తెలిసిందే. ఆ సభ సక్సెస్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడంతో పాటు, సోయం దాదా నేతృత్వంలో రాజకీయ పోరాటం చేస్తూ అనేక సార్లు కేంద్రమంత్రులను, గౌరవ రాష్ట్రపతి , ఉప రాష్ట్రపతి గార్లకు కూడా నివేదికలు అందించడంలో కృషి చేసిన నాయకులు కూడా ఎవరో యావత్ ఆదివాసీ సమాజానికి తెలిసిందే. దాని తరువాత ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి కారణంగా ఆగిపోయిన ప్రజా పోరాటం, జాతి కుద్దు పటేళ్ల కుట్రలతో ఉద్యమ నేత తుడుందెబ్బ నాయకత్వాన్ని వదులుకోవడమే కాకుండా, రాజకీయంగా పదవిని కోల్పోయి చివరికి ఢిల్లీ చేర్చిన పార్టీ నుండి సైతం తప్పుకోవడం తెలిసిందే. అయినా సరే చట్ట బద్దత లేని లంబాడీలను జాబితా నుండి తొలగించాల్సిందే అనే సోయం బాపూరావు దాదా, భద్రాచలం గా చట్ట సభలో అడుగుపెట్టిన తెల్లం వెంకట్రావు గారి ద్వారా సుప్రీం కోర్టులో కొనసాగుతున్న కేసుల్లో ఇంప్లీడ్ చేయడం ద్వారా , ఒక్క సారిగా ఉలిక్కిపడ్డ గోర్ బంజారాలు వ్యక్తిగత దూషణలకు దిగి బెదిరించడంతో, మళ్ళీ జాతిని ఏకం చేయడానికి కావల్సిన ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు కావడానికి కృషి చేసిన, 2017 డిసెంబర్ 31 మొదలు 2025 సెప్టెంబర్ వరకు అవిశ్రాంతంగా ప్రజా పోరాటం, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటం సమన్వయం చేస్తూ , సమ్మక్క తల్లి ఆశీస్సులతో చిరుమల్ల కేంద్రంగా సాంస్కృతిక పోరాటాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిస్వార్థ నాయకున్నే చైర్మన్ గా ఉస్మానియా యూనివర్సిటీలో దాదాపు 250 మంది ప్రతినిధుల సమక్షంలో ఎన్నుకోవడం కూడా యావత్ ఆదివాసీ సమాజానికి తెలిసిందే. 14 సెప్టెంబర్ 2025 నాడు చైర్మన్ గా బాధ్యతలు తీసుకుని, ఒక్క రూపాయి నిధులు లేని ఆదివాసీ 9 తెగల ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా కేవలం 2 వారాల వ్యవధిలో చట్టబద్ధత లేని లంబాడీలను జాబితా నుండి తొలగించడానికి ఆదివాసీ 9 తెగల ధర్మ యుద్ధం ప్రకటించి లొట్ట పిట్ట గండి బీరమయ్య ఆశీస్సులతో గోదావరి నది కి ఇరుపక్కలా జోడయాత్ర నిర్వహించడం ద్వారా 28 సెప్టెంబర్ 2025 ధర్మయుద్ధం సభ అంచనాలకు అందని రీతిలో విజయవంతం అయిన విషయం యావత్ ఆదివాసీ సమాజానికి తెలిసిందే. ఈ సభ సక్సెస్ లో ప్రచార కమిటీ చైర్మన్ , తుడుం దెబ్బ నాయకత్వాన్ని యువకులకు కేటాయించాలని డిమాండ్ చేసి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న డా మైపతి అరుణ్ కుమార్ గారి కృషి అందరికీ తెలిసిందే. దీనితో మళ్లీ కుట్రలు, కుతంత్రాలు మొదలు పెట్టిన జాతి కుద్దు పటేళ్ళ వారం వ్యవధిలోనే వసూలు చేసుకున్న డబ్బులకు లెక్కలు చెప్ప కుండా , అనేక సార్లు పడిపోతున్న ఉద్యమాన్ని నిలబెట్టు కుంటూ , ఉద్యోగాన్ని, కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి కాళ్ళకు చెప్పులు లేకుండా సమ్మక్క తల్లి బాణంతో జాతి ఉద్యమాన్ని ఒక పవిత్ర యజ్ఞంలా చేస్తున్న ఆదివాసీ 9 తెగల జేఏసీ చైర్మన్ పైనే నిందలు వేసి, లంబాడీలను తొలగించే డిమాండ్ ను వదిలి చైర్మన్ ను తొలగించాల్సిందే అంటూ, గోర్ బంజారాలతో తెర వెనుక చేతులు కలిపి, రెండో జాక్ ఏర్పాటుతో ఉద్యమాన్ని ఆపివేయగలిగాము అని విశ్రాంతి తీసుకుంటున్న కుద్దు పటేల్ల నిజ స్వరూపంపై కూడా యావత్ ఆదివాసీ సమాజం ఒక సారి ఆలోచన చేయండి. జాతి కుద్దు పటేళ్లు విశ్రాంతి తీసుకుం టున్న సమయంలో జాతి అస్థిత్వం కోసం అహర్నిశలు పని చేస్తున్న ఉద్యోగ , విద్యార్థి నాయకత్వం సమ్మక్క తల్లి వదలిన బాణంతో, కుమ్రం భీమ్ వదలిన మిస్సైల్ తో వ్యూహాత్మకంగా తుడుందెబ్బ సైన్యాన్ని ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నిర్మాణం చేసుకుని, ఆదివాసీ 9 తెగల జేఏసీ మద్దతు ద్వారా మండుతున్న రికార్డు స్థాయి ఎండల్లో జోడెద్దుల్లా జోడయాత్ర ద్వారా ప్రచారం చేసి, ఆదివాసీ రాజకీయ నాయకుల కుట్రలను సైతం ఛేదించి జూన్ 3 న పాఖాల కొత్తగూడలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుకేకవిజయవంతం కావడంతో మళ్లీ నిద్ర లేచిన కుద్దు పటేళ్లు సంఘాల పేరుతో జాతిని మోసం చేస్తున్న కుట్రలను ఇప్పటికైనా తిప్పి కొట్టాల్సిన బాధ్యత యావత్ ఆదివాసీ సమాజంలోని మేధావులది, ఉద్యోగులది, నిరుద్యోగులది, విద్యార్థులది, మహిళలది, గుడేల పెద్దలది, ప్రజలది. అంతిమంగా యావత్ ఆదివాసీ సమాజానికి శిరస్సు వంచి మనవి చేస్తున్నది మన జాతి అస్తిత్వాన్ని ఉత్తరాది నుండి వలస వచ్చిన గోర్ బంజారాల నుండి, ప్రజా పోరాటాన్ని ప్రతి సారి కూలుస్తున్న జాతి కుద్దు పటేళ్ల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత మీరు తీసుకుంటే, ఆదివాసీ తెగల దేవతల ఆశీస్సులు , పోరాట వీరుల స్ఫూర్తితో గత 10 ఏళ్లుగా పడుతూ లేస్తూ వస్తున్న ప్రజా ఉద్యమ కెరటాల శక్తిని కూడగట్టుకుని 9 డిసెంబర్ 2026 నాటికి మానుకోట గడ్డ మీద ఆదివాసీ సునామీలా లక్షలాది ఆదివాసీలతో 9 తెగల సాంస్కృతిక ర్యాలీ మరియు భారీ బహిరంగ సభ నిర్వహించడానికి మా శాయశక్తులా జోడెద్దుల్లా నిస్వార్థంగా పోరాడుతామని యావత్ ఆదివాసీ సమాజానికి తెలియచేస్తూ ...

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం

**పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**

**43.లక్షల 51వేల మొక్కల జిల్లా లక్ష్యం చేరుటకు పక్కా ప్రణాళిక**

**వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి నీరుపోసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల**

గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జామండ్లపల్లి లో వన మహోత్సవం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు మొక్కలు నాటి నీరు పోశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు వ్యవసాయ 1లక్ష, 60 వేల మొక్కలు, బీసీ వెల్ఫేర్ 5వేలు, పంచాయతీరాజ్ 30 వేలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 31 లక్ష 40 వేలు , ఎక్సైజ్ 60 వేలు, ఫారెస్ట్ 4. లక్షల 50 వేలు, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 5 వేలు, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ 1 లక్ష 30 వేలు, పరిశ్రమల శాఖ 7 వేలు, ఇంటర్ కాలేజ్ ఎడ్యుకేషన్ 3 వేలు, ఇరిగేషన్ 11 వేలు, మైనారిటీ వెల్ఫేర్ 5 వేలు, మున్సిపల్ అథా రిటీస్ 2. లక్షల 50 వేలు, పోలీస్ 60 వేలు, రోడ్లు భవనాల శాఖ 10 వేలు, పాఠశాల విద్యాశాఖ 15 వేలు, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ 10 వేలు, మొత్తం 43 లక్షల 51 వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు,నాటిన మొక్కల పెంపకం సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రీ గార్డ్, రక్షణ ఏర్పాట్లు చేయాలని, సమయానికి నీరు అందించాలని, ఎవెన్యూ ప్లాం టేషన్, మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో డిమాం డ్కు అనుగుణంగా మొక్కలను పెంపకం చేపట్టి వెంటనే అందిం చాలని, సూచించారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియాన్న, ఫారెస్ట్ రేంజర్ అధికారి సురేష్, స్థానిక కౌన్సిలర్లు రజిత, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## చింతలగడ్డ తండాలో ఘనంగా బొడ్రాయి 4వ వార్షికోత్సవం



**పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్తులు,భక్తులు**

**చింతలగడ్డతండలో ఆధ్యాత్మిక సందడి**

**పండుగ వాతావరణంగ్రామ దేవత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**సర్పంచ్ అంగోత్ రజిత రవీందర్**

తొలి సమయంమరిపెడ,జూన్18

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చింతలగడ్డ తండా గ్రామ పంచాయితీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన 4వ వార్షికోత్సవాన్ని సర్పంచ్ అంగోత్ రజిత రవీందర్ ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సం దర్భంగా ఉదయాన్నే బొడ్రాయి వద్ద ప్రత్యేక అలంకరణలు చేశారు.అనంతరం శ్రీనివాస శర్మ,మోహన్ స్వామి శర్మ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి వార్షికోత్సవ పూజలను నిర్వహిం చారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండేందుకు ఆశీర్వదించు తల్లి అంటూ పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా పెద్దలు, మహిళలు, యువకులు,భక్తులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనం తరం గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.గ్రామంలోని మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో చింతలగడ్డతండా గ్రామ పంచాయతీలో ఆధ్యాత్మిక సందడిసంతరించుకోవడంతో పాటు పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అభయాంజనేయ స్వామి కి పూజలు,అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ రజిత రవీందర్ మాట్లాడుతూ.. సకల దేవతల ఆశీ స్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టశ్వర్యాలు,సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీ పెద్దలు, మహిళలు, యువకులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



తొలి సమయం శ్రీరంగాపూర్ జూన్ 18

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో జములమ్మ గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ , గ్రామ పెద్దల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది, గత కొన్ని సంవత్సరాల నుండి జమ్ములమ్మ గుడి శిథిలమై ఉన్నందువల్ల భక్తులకు ఇబ్బంది కలగడం వల్ల సౌకర్యం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు, దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పెద్దలు గ్రామ నాయకులు అందరూ కలిసి కొత్త గుడి నిర్మాణం చేపట్టాలని ముందుకు రావడం జరిగింది, ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు దైవ భక్తులు గుడి నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చి విరాళం అందించడం జరిగింది, కాబట్టి గుడి నిర్మాణం కొరకు భూమి దాతగా భూమి ఇవ్వాలని గ్రామ పెద్దలు అడగగా పురుషోత్తం నాయుడు,సాయిశ్వరి, శివ ముందుకొచ్చి భూమి ఇవ్వడం జరిగింది ,ఇచ్చిన తక్షణమే గ్రామంలోని ప్రజలు, నాయకులు, ఉద్యోగస్తులు చందాలు ఇవ్వడం జరిగింది. భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,సింగిల్ విండో చైర్మన్, సింగల్ విండో డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు,మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచులు , మాజీ ఉపసర్పంచులు,మాజీ వాడు మెంబర్లు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.